శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, చేనేత కార్మికులు

ఉపాధిలేక ఊపిరి వదిలిన నేతన్న

- సిరిసిల్లలో నేత కార్మికుడి బలవన్మరణం
- మూడు నెలలుగా కరువైన ఉపాధి
- ఆదుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

రాజన్న సిరిసిల్ల, మార్చి 12 (నమస్తే తెలంగాణ): ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో నేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీవై నగర్‌కు చెందిన తడుక శ్రీనివాస్ (42)కు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పదిహేను సంవత్సరాల నుంచి శ్రీనివాస్ మరమగ్గాలు నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేతినిండా పని దొరికేది. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లను ఇవ్వకపోవడం, పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో మరమగ్గాలను యజమానులు బంద్‌పెట్టారు. దీంతో శ్రీనివాస్ ఉపాధి కోల్పోయాడు. అనారోగ్య కారణాలు కూడా తోడయ్యాయి. చికిత్స చేయించుకునేందుకు డబ్బులు లేకపోవడం.. కొంతకాలంగా భార్యాపిల్లలు దూరం ఉండటంతో ఆవేదన చెందాడు. తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీనివాస్ సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ రఘుపతి తెలిపారు.

పరిహారం ఇవ్వాలని నేతన్నల ధర్నా..

శ్రీనివాస్ కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని సీఐటీయూ నాయకులు, చేనేత కార్మికులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సంక్షోభం తలెత్తిందని ఆరోపించారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నేతన్నలు ధర్నా చేశారు. వెంటనే ప్రభుత్వరంగ సంస్థలకు సంబంధించి వస్త్ర ఉత్పత్తుల ఆర్డర్లు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ రాక

నాగర్‌కర్నూల్, మార్చి 12 : ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 16న నాగర్‌కర్నూల్‌కు రానున్నారని బీసీ కమిషన్ జాతీయ మాజీ సభ్యుడు ఆచారి తెలిపారు. మంగళవారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి సభా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ సమీపంలోని ఉయ్యాలవాడ శివారులో బహిరంగసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారసభలో మోదీ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. భూత్పూర్–శ్రీశైలం జాతీయ రహదారి, గద్వాల నుంచి సూర్యాపేట వరకు రైల్వేలైన్ సాధనకు ప్రధాని మోదీకి సభలో విన్నవిస్తామని తెలిపారు.

మరణిస్తూ మరో ముగ్గురికి ప్రాణదానం

- డెంగీతో యువకుడి బ్రెయిన్ డెడ్
- కొడుకు అవయవాలు దానం చేసిన తల్లిదండ్రులు

శంకరపట్నం, మార్చి 12 : పట్టుమని 24 ఏండ్లు కూడా నిండలేదు. అప్పుడే ఆ యువకుడిని డెంగీ జ్వరం రూపంలో మృత్యువు కబళించింది. కన్న కొడుకు కానరాని లోకాలకు వెళ్లిన పుట్టెడు దుఃఖంలోనూ ఆ తల్లిదండ్రులు ఔదార్యం చూపారు. తమ కొడుకు అవయవాలు దానం చేసి మరో ముగ్గురికి ప్రాణదానం చేశారు. వివరాలిలా.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నంకు చెందిన గాజుల శ్రీనివాస్–రమాదేవి దంపతుల చిన్న కొడుకు నందన్ (24)కు ఇటీవల డెంగీ జ్వరం రావడంతో తల్లిదండ్రులు సికింద్రాబాద్ యశోద దవాఖానలో చేర్పించారు. 19 రోజులపాటు క్రిటికల్ కేర్ యూనిట్‌లో ఉంచి మెరుగైన వైద్యం అందించినా ఫలితం దక్కకపోవడంతో బ్రెయిన్ డెడ్ అయినట్టు వైద్యులు తెలిపారు. ఇదే సమయంలో జీవన్‌దాన్ సంస్థ ఆ తల్లిదండ్రులకు అవయవ దానంపై అవగాహన కల్పించడంతో తమ కొడుకు అవయవదానానికి ముందుకు వచ్చారు. దీంతో వైద్యులు కాలేయం, గుండె, ఊపిరితిత్తులను సేకరించారు. ఆ తర్వాత దవాఖాన వైద్యులు, నర్సులతో పాటు సెక్యూరిటీ సిబ్బంది మృతదేహం వద్ద గౌరవ వందనం సమర్పించారు.

రాష్ట్రానికి కేన్స్ గుడ్‌బై!

మొదటిపేజీ తరువాయి...

ఏర్పాటు ప్రణాళికను అకస్మాత్తుగా నిలిపివేసింది. ఇప్పుడీ పరిశ్రమను గుజరాత్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ఓ ఆంగ్ల పత్రిక మంగళవారం కథనాన్ని ప్రచురించింది.

కొంగరకలాన్ యూనిట్ ఈఎంఎస్‌గా మార్పు

ఆంగ్లపత్రిక కథనం ప్రకారం.. కేన్స్ సెమీకాన్ సంస్థ గుజరాత్‌లోని సనంద్‌లో రూ. 5 వేల కోట్ల (రూ.1000 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ సహా) పెట్టుబడితో ఔట్‌సోర్సింగ్ సెమికండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ (ఓఎస్‌ఏటీ) యూనిట్ ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం అక్కడే అమెరికాకు చెందిన చిప్ తయారీ సంస్థ మైక్రాన్‌తో పాటు మురుగప్ప గ్రూప్‌కు చెందిన సీజీ పవర్ కూడా చిప్‌ల అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్(ఏటీఎంపీ) యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నాయి. గుజరాత్‌లో సెమీకండక్టర్ల ఎకోసిస్టం మెరుగ్గా ఉండడంతోనే కేన్స్ సంస్థ అక్కడికి తరలివెళ్తున్నది. ఈ నేపథ్యంలో కొంగరకలాన్‌లోని ప్రతిపాదిత యూనిట్‌ను ఈఎంఎస్ (ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్) యూనిట్‌గా మార్చనుంది. సనంద్‌లో ఓఎస్‌టీ ఏర్పాటుకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేన్స్ సంస్థ కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుందని, మరికొన్ని రోజుల్లోనే కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని పత్రిక తన కథనంలో పేర్కొంది. సనంద్ ఓఎస్‌ఏటీ కోసం ఇప్పటికే 25 మంది సీనియర్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్‌లు, శిక్షణ తీసుకుంటున్న ఇతర ఉద్యోగులు కాకుండా మరో 10మంది మహిళా ఉద్యోగులను కూడా సంస్థ నియమించుకున్నట్టు పేర్కొంది. కేన్స్ సంస్థ తరలిపోతున్నట్టు వస్తున్న వార్తలపై పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ స్పందిస్తూ ఆ విషయం తనకు తెలియదని బదులిచ్చారు. సెమీకండక్టర్ల తయారీలో కేన్స్‌తో భాగస్వామ్యమైన కంపెనీలు కూడా దీనిపై స్పందించేందుకు నిరాకరించాయి.

సెమీకండక్టర్ల పరిశ్రమకు కేరాఫ్‌గా గుజరాత్

ప్రపంచంలోని నాలుగు ప్రముఖ సంస్థలు భారత్‌లో సెమీకండక్టర్ల తయారీ యూనిట్ల స్థాపనకు ముందుకొచ్చాయి. రాబోయే ఐదేండ్లలో సెమీకండక్టర్ల ఉత్పత్తిలో మొదటి ఐదు దేశాల్లో భారత్ ఒకటిగా నిలుస్తుందని కేంద్రం భావిస్తున్నది. తైవాన్‌కు చెందిన పవర్‌చిప్ సెమీకండక్టర్ కార్ప్‌తో కలిసి టాటాగ్రూప్ దేశంలోనే మొట్టమొదటి యూనిట్‌ను రూ. 91,000 కోట్ల పెట్టుబడితో గుజరాత్‌లోని ధోలేరాలో ఏర్పాటు చేస్తున్నది. ఇందులో సెమీకండక్టర్ ఫ్యాబ్ సౌకర్యం కూడా ఉంది. ఇదే గ్రూపు అస్సాంలోని మోరిగావ్‌లో రూ. 27,000 కోట్లతో చిప్ అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్(ఏటీఎంపీ) సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నది. సీజీ పవర్ కంపెనీ జపాన్‌కు చెందిన రెనెసాస్, థాయ్‌లాండ్‌కు చెందిన స్టార్స్ మైక్రో ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్యంలో సనంద్‌లో రూ. 76,00కోట్ల వ్యయంతో చిప్ అసెంబ్లీ సౌకర్యాన్ని ఏర్పాటుచేస్తున్నది. తాజాగా కేన్స్ సంస్థ కూడా సనంద్‌లో యూనిట్ ఏర్పాటునకు సన్నాహాలు చేస్తుండడం గమనార్హం. కర్ణాటకలోని మైసూరు కేంద్రంగా ఉన్న కేన్స్ సెమీకాన్ సంస్థ నూరుశాతం కేన్స్ టెక్నాలజీ అనుబంధ సంస్థ. నాలుగు దశాబ్దాల క్రితం ఏర్పాటైన ఈ సంస్థ మైసూరు, బెంగుళూరు, చెన్నయ్, పూణె, మనేసర్, పర్వానూ తదితర ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసు(ఈఎంఎస్)లను, ముంబై, కొచ్చిలలో సర్వీస్ సెంటర్లను కలిగివుంది.

కార్నింగ్ వెళ్లిన మూడు నెలలకే

అమెరికాకు చెందిన గొరిల్లా గ్లాస్ తయారీ సంస్థ కార్నింగ్ సైతం మొదట తెలంగాణలో తయారీ యూనిట్ ఏర్పాటునకు ముందుకొచ్చింది. అప్పటి పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్‌తో చర్చలు జరిపి కంపెనీ ఏర్పాటునకు అవసరమైన ప్రణాళికలు ప్రకటించింది. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన కొద్ది రోజుల్లోనే సదరు సంస్థ తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను ఉపసంహరించుకొని చెన్నయ్‌కు తరలివెళ్లింది. అక్కడ రూ. 1000 కోట్ల పెట్టుబడితో 300మంది ఉద్యోగులతో పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నది. కేటీఆర్ కృషితో పలు జాతీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఫాక్స్‌కాన్‌తోపాటు కేన్స్ వంటి సంస్థలు ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటుచేస్తే ఎలక్ట్రానిక్స్‌తోపాటు సెమీకండక్టర్ల తయారీలోనూ తెలంగాణకు ప్రత్యేక స్థానం దక్కేది. కేన్స్ వంటి దిగ్గజ సంస్థ గుజరాత్‌కు తరలివెళ్లడం రాష్ట్రానికి పెద్దదెబ్బగా పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

పరిశ్రమలను తరలిపోనివ్వద్దు

రాష్ట్రం నుంచి పెట్టుబడులు తరలిపోతుండడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. సెమీకండక్టర్ రంగంలో అత్యంత కీలకమైన పెట్టుబడిగా భావిస్తున్న కేన్స్ సెమీకాన్ సంస్థ తెలంగాణ నుంచి గుజరాత్‌కు తరలిపోతున్నట్టు వస్తున్న వార్తలపై ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ కంపెనీ కర్ణాటక వెళ్లేందుకు సిద్ధపడితే ఎన్నో ప్రయత్నాలు చేసి తెలంగాణలో పెట్టుబడికి ఒప్పించామని గుర్తుచేసుకున్నారు. కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ పరిశ్రమకు దగ్గరగా భూమి కావాలంటే పది రోజుల్లోనే అవసరమైన భూమిని కేటాయించినట్టు, కంపెనీని ఒప్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వం మారడంతో ఇప్పుడీ కంపెనీ గుజరాత్‌కు తరలిస్తున్నట్టు వస్తున్న వార్తలపై 'ఎక్స్' ద్వారా స్పందించారు. ఈ కంపెనీ ఓఎస్ఏటీ (ఓశాట్) యూనిట్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంతోపాటు, సెమీకండక్టర్ పరిశ్రమ ఎకో సిస్టంకు అత్యంత కీలకమైనదని, ఈ పరిశ్రమ వస్తే ఈ రెండు రంగాల్లో రాష్ట్రం మరింత పురోగతి సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కంపెనీ యాజమాన్యాన్ని సంప్రదించి అవసరమైన చర్చలు జరిపి తెలంగాణలోనే తమ పెట్టుబడులను కొనసాగించే విధంగా ఒప్పించాలని కేటీఆర్ సూచించారు. లేదంటే రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు పదేండ్ల పాటు చేసిన కృషి నిష్ఫలం అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.

జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ తుది తీర్పునకు లోబడి ఉండాలి

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): గురుకుల విద్యా సంస్థల్లో జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీ తమ తుది తీర్పునకు లోబడి ఉండాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పోస్టుల భర్తీ కోసం నిరుడు వెలువరించిన నోటిఫికేషన్‌లోని నిబంధనలను అమలు చేయకుండా తమను పక్కన పెట్టారంటూ జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన గంగాప్రసాద్ సహా 10 మంది హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ పుల్లా కార్తీక్ మంగళవారం విచారణ జరిపారు. జంతు శాస్త్రం, వృక్ష శాస్త్రం లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసేవారు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ పూర్తిచేసి ఉండాలని, ఎమ్మెస్సీని ఏ సబ్జెక్టులో పూర్తిచేసినా ఫర్వాలేదని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారని పిటిషనర్ల తరపు న్యాయవాది చిల్లా రమేశ్ తెలిపారు. దీంతో జంతుశాస్త్రం, వృక్ష శాస్త్రంలో డిగ్రీ పూర్తిచేసి ఎంఎస్సీలో మరో సబ్జెక్ట్ చదివినవారు సైతం జూనియర్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్నరని, పరీక్షల అనంతరం ప్రకటించిన మెరిట్ లిస్ట్‌లోనూ పిటిషనర్ల పేర్లు ఉన్నాయని వివరించారు. కానీ, సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిన తర్వాత పిటిషనర్ల అర్హతపై నిపుణుల కమిటీ వేశామని, ఆ కమిటీ నుంచి నివేదిక వచ్చే వరకు ఆగాలని పేర్కొన్న అధికారులు.. ఆ నివేదిక రాకముందే పిటిషనర్లను పక్కన పెట్టి ఇతరులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చారని రమేశ్ వివరించారు. ఇది ఎంత మాత్రం సమర్థనీయం కాదని ఆయన పేర్కొంటూ.. మెరిట్ ప్రకారం పిటిషనర్లకు కూడా అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చేలా అధికారులను ఆదేశించాలని కోరారు. దీంతో పిటిషనర్ల అభ్యంతరాలపై స్పందించాలని, పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన న్యాయమూర్తి.. తదుపరి విచారణ 2 వారాలకు వాయిదా వేశారు.

ఏసీబీ హెల్ప్‌లైన్ @ 24/7

నిరంతరం అందుబాటులో 1064 టోల్‌ఫ్రీ సేవలు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అవినీతి నిరోధక శాఖ హెల్ప్‌లైన్ నంబర్ 1064 సేవలు ఇక నుంచి 24 గంటలూ అందుబాటులో ఉంటాయని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ ఎక్స్(ట్విటర్) వేదికగా వెల్లడించారు. ఏసీబీ హెల్ప్ డెస్క్ (కాల్ సెంటర్) కోసం ప్రత్యేకంగా గది, ఇతర సదుపాయాలు కల్పించడంతోపాటు ఇద్దరు అదనపు సిబ్బందిని నియమించినట్టు తెలిపారు. గతంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకే ఏసీబీ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉండేదని, దీంతో లంచం డిమాండ్ చేసిన ఓ అధికారిపై సోమవారం రాత్రి రియాజుద్దీన్ అనే నెటిజన్ ఏసీబీ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు చేసేందుకు సంశయించాడని వివరించారు. రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకే ఏసీబీ హెల్ప్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయన్న భావనతో కేవలం మిస్డ్‌కాల్‌తో సరిపెట్టానని, దీంతో ఏసీబీ సిబ్బందే అనూహ్యంగా తన నంబర్‌కు కాల్ చేసి, ఆ లంచగొండి అధికారి వివరాలను తీసుకోవడంతోపాటు ఆయనను పట్టుకునేందుకు ఎలా ముందుకెళ్లాలో కూడా దిశానిర్దేశం చేశారని రియాజుద్దీన్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చాడు. ఈ విషయంలో ఏసీబీ డీజీ సీవీ ఆనంద్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ తన పోస్టుకు ఆయనను ట్యాగ్ చేశాడు. దీంతో రియాజుద్దీన్ పోస్టును సీవీ ఆనంద్ రీపోస్టు చేశారు. గతవారం ఏసీబీ పనితీరుపై సమీక్షించి, హెల్ప్‌లైన్ నంబర్ 24 గంటలూ పనిచేసేలా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. లంచాల కోసం వేధించే అధికారులపై ఫిర్యాదు చేసేందుకు బాధితులు ఇక ఏ సమయంలోనైనా ఏసీబీ హెల్ప్‌లైన్‌ను ఆశ్రయించవచ్చని స్పష్టం చేశారు.

ఏటా సెప్టెంబర్ 17న 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'

న్యూఢిల్లీ, మార్చి 12: ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు కేంద్ర హోంశాఖ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. హైదరాబాద్ విముక్తి పోరాట అమర వీరులను గుర్తు చేసుకునేందుకు సెప్టెంబర్ 17న అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ఈ నోటిఫికేషన్‌లో ప్రకటించింది. కాగా, ఇప్పటికే గత కొన్నేండ్లుగా కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచనకు గుర్తుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.

'టీజీ'కి కేంద్రం అనుమతి

హైదరాబాద్, మార్చి 12: తెలంగాణ వాహనాల రిజిస్ట్రేషన్ ప్రిఫిక్స్‌ను 'టీఎస్' నుంచి 'టీజీ'గా మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో ఇకపై వాహనాల నంబర్ ప్లేట్లు టీజీతో ప్రారంభం అవుతాయి. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ మంగళవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేసింది వాహనాల రిజిస్ట్రేషన్ కోడ్‌లో టీఎస్‌కు బదులుగా టీజీని తీసుకురాబోతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే తెలిపింది. ఈ విషయం తెలుపుతూ కేంద్రానికి లేఖ రాసింది. తాజాగా, ఈ ప్రతిపాదనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

45 రోజుల్లో యూనిఫారాలు సిద్ధంచేయాలి

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని విద్యార్థులకు అందించే యూనిఫారాలను వస్త్రం అందిన 45 రోజుల్లో తయారు చేసి, పంపిణీకి సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వీటిని కుట్టేందుకు మహిళా సంఘాలను గుర్తించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. సర్కారు బడుల్లోని విద్యార్థులే కాకుండా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లోని విద్యార్థులకు యూనిఫారాలను కుట్టించే బాధ్యతను మహిళాసంఘాలకు అప్పగించారు. రాష్ట్రంలో మొత్తం 63,44,985 జతల యూనిఫారాలు కుట్టాల్సి ఉంటున్నదని ప్రాథమికంగా అంచనావేశారు. వీ వీటిని కుట్టేందుకు 28,200 మహిళా సంఘాలు అవసరమని తేల్చారు. జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్లు ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

200	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.002341157	ఉరుగంటి ఉమా రాణి భర్త శ్రవణ్ కుమార్	ACC పైకప్పు	232	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.00183948	వనమా పద్మ భర్త రమణకుమార్	RCC నిర్మాణం (G+1)	264	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.000752515	కోలా నాగమణి భర్త శ్రీనివాస్	RCC నిర్మాణం
201	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.00183948	పల్లోజు సాంభశివ చారి తండ్రి బ్రహ్మయ్య	ACC పైకప్పు	233	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.002508382	గుండా లక్ష్మమ్మ భర్త కోటేశ్ రావు	RCC నిర్మాణం	265	గ్రామ కంఠం	ప్రభుత్వ భూమి	పొడి (వాణిజ్య)	0.001003353	రోడ్డు	
202	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001923093	చింతల సైదులు తండ్రి సోమయ్య	ACC పైకప్పు	234	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001672255	తిరునగర్ వేణుగోపాల్ తండ్రి సత్యనారాయణ	RCC నిర్మాణం (G+1)	266	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.002675608	గుండా లింగయ్య శ్రీరాములు	RCC నిర్మాణం + ACC పైకప్పు
203	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.002006706	పారేపల్లి శోభ భర్త రవి	ACC పైకప్పు	235	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.002173931	తిరునగర్ ప్రసాద్ తండ్రి సత్యనారాయణ	RCC నిర్మాణం (G+1)	267	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001672255	నునే సువర్ణ భర్త శ్రీనివాస్	ACC పైకప్పు
204	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.008361274	డాక్టర్.శరత్ బాబు తండ్రి సత్యనారాయణ	RCC నిర్మాణం (G+2)	236	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.004515088	రైని జ్యోతి భర్త శ్రీనివాస్	RCC నిర్మాణం (G+1)	268	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001254191	శ్రీపాతి అపర్ణ	ACC పైకప్పు
205	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.004933152	ఆర్య సమాజ్ టెంపుల్ (G+2)	RCC నిర్మాణం	237	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.002257544	వరగాలి సైదమ్మ భర్త లచ్చి నారాయణ	RCC నిర్మాణం (G+1)	269	గ్రామ కంఠం	ప్రభుత్వ భూమి	పొడి (వాణిజ్య)	0.002341157	రోడ్డు	
206	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.002591995	ఆర్య సమాజ్ పాప్స్	ACC పైకప్పు	238	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.00426425	అనుపతి సత్యనారాయణ తండ్రి గంగరాజు, సరస్వతి భర్త సత్యనారాయణ	RCC నిర్మాణం (G+1)	270	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.004347862	మెడిశెట్టి సత్యనారాయణ తండ్రి సుబ్బారాయుడు	ACC పైకప్పు
207	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001003353	తుడుపునురి సక్కుబాయి భర్త రామ్మూర్తి గుప్తా	ACC పైకప్పు	239	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.002006706	పారేపల్లి జానకిరాములు తండ్రి జానకిరాములు	RCC నిర్మాణం	271	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.006856245	సరిల్ల నరేష్ , సురేష్ ,రాజేష్	ACC పైకప్పు
208	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001086966	పారేపల్లి శోభ భర్త రవినాద్	ACC పైకప్పు	240	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001755868	జమాల్ పూరి అర్జున్ తండ్రి మదన్	RCC నిర్మాణం	272	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001505029	దుండిగల శ్రీనివాస్ తండ్రి వెంకయ్య	ACC పైకప్పు
209	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.000836127	చౌడవరపు వెంకటేశ్వర్లు తండ్రి వీరయ్య	ACC పైకప్పు	241	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001923093	చల్లా శ్రవంతి భర్త వీరయ్య	ఓపెన్ ల్యాండ్	273	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001170578	లింగంపల్లి రేవతమ్మ భర్త మట్టయ్య	ACC పైకప్పు
210	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001588642	గండం వెంకటరమణ తండ్రి రామ్మూర్తి గండం ప్రకాష్ తండ్రి మల్లయ్య	ACC పైకప్పు + RCC నిర్మాణం	242	గ్రామ కంఠం	ప్రభుత్వ భూమి	పొడి (వాణిజ్య)	0.002424769	రోడ్డు		274	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.000250838	లింగంపల్లి రేవతమ్మ భర్త మట్టయ్య	ACC పైకప్పు
211	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.000752515	చెన్న రవి తండ్రి రామ నర్సయ్య	RCC నిర్మాణం (G+1)	243	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.01045159	శ్రీనివాస్ సింగ్ తండ్రి లోనేమాన్ సింగ్	RCC నిర్మాణం (G+1)	275	గ్రామ కంఠం	ప్రభుత్వ భూమి	పొడి (వాణిజ్య)	0.00183948	రోడ్డు	
212	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.000752515	గుడుకుంట్ల శకుంతల భర్త రామయ్య	RCC నిర్మాణం (G+1)	244	గ్రామ కంఠం	ప్రభుత్వ భూమి	పొడి (వాణిజ్య)	0.001254191	రోడ్డు		276	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.003010059	లింగంపల్లి సీతారాములు తండ్రి సైదులు	ACC పైకప్పు
213	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.000668902	చల్లా నాగేందర్ తండ్రి మాణిక్యం	RCC నిర్మాణం	245	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.00794321	యార్లగడ్డ శ్రీనివాసరావు తండ్రి కోటేశ్వర్ రావు	RCC నిర్మాణం	277	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.00518399	కోలా గురువయ్య తండ్రి వెంకయ్య	RCC నిర్మాణం
214	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.000668902	చల్లా క్రిష్ణ తండ్రి మాణిక్యం	RCC నిర్మాణం	246	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.003177284	చందన్ సింగ్ తండ్రి లక్ష్మణ్ సింగ్	RCC నిర్మాణం (G+2)	278	గ్రామ కంఠం	ప్రైవేట్	పొడి (వాణిజ్య)	0.001421417	పర్నబోయిన లచ్చయ్య తండ్రి ముత్తయ్య	ACC పైకప్పు